
# పునరావృతం

పులిపాక కనకదుర్గ



''వెళ్ళక తప్పదా?'' బేలగా అంది విమల.

నాకు విశాఖపట్నం ట్రాన్స్‌ఫర్ అయ్యిందని చెప్పగానే తన ప్రతిస్పందన అది.

''తప్పదులానే వుంది'' క్లుప్తంగా అన్నాన్నేను.

''ఎలాగండీ బబ్లూ ఈ ఏడాదే టెన్త్‌కొచ్చాడు. మూడేళ్లనించి చదువుతున్న స్కూల్ మారితే వాడికి కష్టంకాదూ?''

''మరయితే ఏం చేద్దాం?''

''మీరే ఆలోచించండి. నా బుర్ర అస్సలు పనిచేయటం లేదు'' దిగులుగా అంది.

''అప్పుడే తొందరేముంది? మరో రెండు వారాలు గడువుందిగా జాయినవ్వడానికి'' తాత్కాలికంగా తనని సమాధాన పరుస్తూ అన్నాను.

***

ఉవ్వెత్తున ఎగసిపడే కెరటాలు. పిల్లల ఆటపాటలతో సందడిగా ఉంది. బీచ్.

విశాఖపట్నం బ్రాంచిలో జాయినయ్యి నాలుగు రోజులయ్యింది. మనిషిని ఇక్కడే వున్నా మనసంతా హైద్రాబాద్‌లోనే వుంది. పిల్లలతో, ఇతరత్రా బాధ్యతలతో విమల ఎంత సతమతమవుతోందోనని ఒకటే దిగులు.

''మీరు లేకుండా నేనొక్కదాన్నే ఈ బాధ్యతలని నెరవేర్చలేనండీ'' విశాఖపట్నానికి బయలుదేరుతుంటే విమల కళ్లనీళ్ల పర్యంతమయ్యింది.

''అలా అంటే ఎలా చెప్పు? ఒక్క సంవత్సరం కష్టపడితే బబ్లూ టెన్త్ అయిపోతుంది. ఆ తరువాత మీరు కూడా అక్కడికి వచ్చేయచ్చు'' అనునయంగా అన్నాను.

''అయినా సరే మీరు లేకుండా నేనూ, పిల్లలు...'' గొంతు పూడుకుపోయింది విమలకు.

''ఏం మాస్టారూ నీళ్లని చూడగానే హుస్సేన్‌సాగర్ గుర్తొచ్చిందా?'' ఎప్పుడొచ్చాడో ఎదురుగా మా ఆఫీసులోనే పని చేసే సీతారాం. పక్కనే అతని భార్యాపిల్లలు కాబోలు.

నమస్కార ప్రతి నమస్కారాలయ్యాయి.

''ఏం మాస్టారు ఈ ఏడాది ఫ్యామిలీని షిఫ్ట్ చేయరుట కదా. ఇల్లు వెతుక్కోవాల్సిన అవసరం లేదన్నమాట.''

'అలాంటిదేం లేదు. హాలిడేస్‌కు పిల్లలూ, మా ఆవిడా వస్తుంటారు. మంచి పోర్షన్‌కోసం చూస్తున్నాను''.

''మరి చెప్పరేం. మేముండే లొకాలిటీలోనే మంచి ఇల్లుంది. రెంట్ మనకు అందుబాటులోనే వుంటుంది. రేపు సాయంత్రం ఆఫీసు నుంచి డైరెక్ట్‌గా వెళ్లి చూద్దాం'' కలుపుగోలుగా అన్నాడు సీతారాం.

మర్నాడు సాయంత్రం ఇద్దరం వెళ్లి ఇల్లు చూశాం. నాలుగు గదుల ఇల్లది. గాలి, వెలుతురూ ధారాళంగా వస్తున్నాయి. నీళ్లకు ఇబ్బంది లేదు. అద్దె కూడా అందుబాటులోనే వుంది. వెంటనే అడ్వాన్సు ఇచ్చేశాను.

''అదృష్టవంతులు. పెద్దగా శ్రమపడకుండా చక్కటి ఇల్లు దొరికింది'' అభినందించాడు సీతారాం.

మంచిరోజు చూసుకుని గెస్ట్‌హౌస్ నుంచి కొత్త ఇంటికి మారిపోయాను.

''హోటల్ తిండి తినకండి. మీకస్సలు పడదు. ఓపికుంటే కూరో,పప్పో చేసుకోండి. లేదంటే ఇంత కందిగుండ, గోంగూర పచ్చడితో కానిచ్చెయ్యండి. పెరుగెలాగూ వుంటుంది'' శ్రీమతి హెచ్చరింపులను మననం చేసుకుంటూ బియ్యానికి ఎసరు పడేశాను, మరోపక్క కూర చేయాలా వద్దా అని తర్జనభర్జన పడుతూ. చదువుకునే రోజుల్నుంచీ స్వయంపాకం నాకు అలవాటే. స్నానానికి వెళ్తుండగా సీతారాం వచ్చేశాడు. వెంట ఓ ఆడమనిషి. వయసు ముప్ఫై దాకా వుండొచ్చు. ఉన్నంతలో శుభ్రంగా వుంది. మొహంలో మటుకు దైన్యం గూడుకట్టుకుని వుంది.

''ఈమె వసంత అని మాకు దూరపు బంధువు. చిన్నవయసులోనే భర్తను కోల్పోయింది. ఇద్దరు పిల్లలు. పెద్దగా చదువుకోలేదు. మీకేమయినా వంట పనికి. ఇంటిపనికి మనిషి కావాలేమోనని తీసుకొచ్చాను'' ఉపోద్ఘాతంగా అన్నాడు.

దైన్యానికి ప్రతీకలా వున్న ఆమెని చూస్తుంటే ఎందుకో అపరిమితమయిన జాలేసింది. వద్దు అని చెప్పలేక ''ప్రస్తుతానికి అవసరం లేదు తరువాత ఆలోచిద్దాంలే'' ఎలాగోలా గొంతు పెగుల్చుకుని అన్నాను.

''పోనీ అప్పడాలు, వడియాలు తీసుకుంటారా? అయిదు రూపాయలకు పది అప్పడాలు'' పక్కనున్న సంచీలోంచి ప్యాకెట్లను తీసి చూపిస్తూ అభ్యర్ధనగా అంది వసంత.

కాదనలేక పది రూపాయలిచ్చి రెండు ప్యాకెట్లని కొన్నాను.

''మీ దగ్గర కాకపోతే ఎక్కడయినా పని ఇప్పించండి సార్'' సెలవు తీసుకునే ముందు వేడుకోలుగా అడిగింది వసంత.

మౌనంగా తలూపాను.

ఆ తరువాత నాలుగు రోజులదాకా జాలిగొలిపే వసంత రూపమే కళ్లముందు కదలాడింది. క్రమంగా పని ఒత్తిడిలో ఆమె విషయం మరుగున పడిపోయింది.

ఈసారి విమల ఫోన్ చేసినప్పుడు ఓ సంతోషకరమయిన వార్త చెప్పింది. చంద్రానికి ఏడాదిక్రితమే విశాఖపట్నం ట్రాన్స్‌ఫరయ్యిందట. అడ్రస్ అదీ చెప్పి ఫోన్ పెట్టేసింది. ఆఫీసు అయిపోయాక పొద్దుగడవక బాధపడుతున్న నాకు ఈ వార్త నిజంగానే పెద్ద రిలీఫ్. సాయంత్రం ఆఫీసు నుంచి బయటపడగానే విమల చెప్పిన అడ్రస్ ప్రకారం ఇల్లు వెతుక్కుంటూ వెళ్లేను. చంద్రం నాకు స్వయాన బాబాయ్ కొడుకు. అయితే చంద్రంకంటే నాకు బాబాయ్‌తోటే స్నేహం ఎక్కువ. నా చిన్నతనాన బాబాయ్ తన పెళ్లికి ముందు మాతోనే వుండేవాడు. నాన్నగారు ఎంత స్ట్రిక్టో బాబాయ్ అంత సరదా మనిషి. పండగ సీజన్ వస్తే మాతోపాటే కలిసిపోయి గాలిపటాలు ఎగరవేసేవారు. అర్ధంకాని చిక్కు లెక్క



## ...నెలరాణి నీ రూపు తెలిసిందిలే

ఇంకేముంది 'ప్లేబాయ్' పత్రిక్కి ముఖపత్ర సుందరిని అయిపోతున్నానని చాటింపేసుకున్న మల్లికా షెరావత్ బండారం బయటపడింది. ఈ దెబ్బతో అమ్మడు హాలీవుడ్‌ను కూడా తాకడం తథ్యం అని లెక్కలేసిన సినీ పండితులు నోరెళ్లబెట్టేలా, అలాంటిదేమీ లేదని ఆ పత్రిక తేల్చిచెప్పింది. ఈ వార్త తెలిసిన వెంటనే చాలామంది భారతీయ పాత్రికేయులు ప్లేబాయ్ పత్రిక వైస్ ప్రిసిడెంట్ బిల్ ఫర్లేని కలిశారు. ఫొటో సెషన్ కాన్‌సెప్ట్ ఏమిటని ఆరా తీశారు. ఆయనకి విషయం అర్థం కాలేదు. ఏమిటి మీరడుగుతున్నదని ఎదురు ప్రశ్నించాడు. విలేకరులు విషయం వివరించారు. ఆయనకి ఒళ్లు మండిపోయింది. ఎలా కనిపిస్తున్నాం మీ కళ్లకు అంటూ కళ్లెర్రజేశాడు. అసలు ఈ మల్లిక ఎవరని ఎదురుప్రశ్నించాడు. మనవాళ్లు మాటాడకుండా బయటకు వచ్చేశారు. ఇప్పుడు మల్లిక గురించి కొత్త విషయాలు మరికొన్ని బయటపడుతున్నాయి. ఈ పిల్లకు చాలా రోజులక్రితమే పెళ్లయింది. పెటాకులూ అయింది.



## యారా దా తాషాన్

ఫోటోలోని పిల్లను గుర్తుపట్టారా? జ్ఞాపకం రాకపోతే జాగ్రత్తగా గుర్తు చేసుకోండి. అదీ... గుర్తొచ్చిందా... యువార్ రైట్... ఆమీర్‌ఖాన్ కోకోకోలా యాడ్‌లో వేసిన అమ్మాయి. పేరు శిల్పా ఆనంద్. ఆమీర్ బావిలోంచి కోక్ బాటిల్స్ తీసిస్తాడే... ఆ యాడ్‌లో వేసిన ముగ్గురు ముద్దుగుమ్మల్లో ఒక పిల్ల. ముంబైకి చెందిన శిల్ప అందరి మాదిరే గ్రాడ్యుయేట్. సాఫ్ట్‌వేర్ డెవలపర్. టి.వి. కమర్షియల్స్ చాలా వాటిల్లో వేసింది. సినిమా ఆరంగేట్రం కోసం కాచుక్కూచున్నది. నో ప్రాబ్లెం...త్వరలోనే పెద్దతెరమీద చూస్తాం.

లని స్సార్లకంటే చక్కగా అర్థమయ్యేలా చెప్పేవారు. నా పన్నెండో పుట్టినరోజుకి బాబాయ్ ప్రెజెంట్ చేసిన క్రికెట్ బ్యాట్ ఇప్పటికీ నా దగ్గర భద్రంగానే వుంది. బాబాయ్ మా దగ్గర వున్న రెండు సంవత్సరాలూ రెండు క్షణాల్లో గడిచిపోయాయి. పిన్నితో పెళ్లయ్యాక బాబాయ్ వేరు వెళ్లిపోయాడు. అలాంటి నా చిన్ననాటి పెద్దనేస్తాన్ని చాలాకాలం తరువాత మళ్లీ కలువబోతున్నందుకు ఎంతో ఉద్వేగంగా అనిపించింది. పెద్దగా శ్రమ పడకుండానే వాళ్లుంటున్న ఇంటిని కనుక్కోగలిగేను.

''ఏంటి బాబాయ్ చందూకు విశాఖపట్నం ట్రాన్స్‌ఫరయినట్టు నాకు తెలియపరచనేలేదు'' కుశలప్రశ్నలు వెయ్యాలన్న ఆలోచనే రాలేదు నాకు.

పడక్కుర్చీలో వెనక్కు వాలి రిలాక్స్‌డ్‌గా కూర్చున్న బాబాయ్ మొహం నన్ను చూడగానే సంతోషంతో వికసించింది. ''గ్లోబలైజేషన్ మూలాన ప్రపంచమంతా ఓ కుగ్రామంలాగా మారిపోవడం ఏమోగానీ మనుషుల మధ్య దూరం బొత్తిగా పెరిగిపోయిందిరా'' తనదయిన శైలిలో సమాధానం చెప్తూ ఎదురుగా వున్న కుర్చీని ఆఫర్ చేశాడు.

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. ''పిన్ని ఏది బాబాయ్?'' పరిసరాలను ఓవంక గమనిస్తూనే అడిగేను.

''గదిలో పడుకున్నట్లుంది, రా చూద్దాం'' పక్క గదిలోకి దారితీశాడు బాబాయ్. నేను కూడా అనుసరించాను.

''దమయంతీ ఎవరొచ్చారో చూడు'' పిన్నిని మృదువుగా తట్టిలేపుతూ చెప్పాడు బాబాయ్. పిన్ని మొహంలో నన్ను చూసినందుకు అనూహ్యమయిన ఆనందం.

''ఏం శంకరం ఇదేనా రావటం? పిల్లలు, విమల బాగున్నారా?'' గోడకు చేరగిలబడి కూర్చుంటూ ఆప్యాయంగా అడిగింది.

''అంతా కులాసాయే పిన్నీ. మీరంతా ఎలా వున్నారు? చంద్రం ఇంకా ఆఫీసు నుంచి రాలేదా?''

''చంద్రం ఇంకా ఆఫీసు నుంచి రాలేదు. ఇహ నా సంగతి ఏమడుగుతావులే? డాక్టర్లు కీళ్లవాతం అన్నారు. కూర్చుంటే లేవలేను, లేస్తే కూర్చోలేను. ఆఖరికి ఆయనకు ఇంత వండిపెట్టటానికి కూడా పనికిరాకుండాపోయాను'' పిన్ని కళ్లల్లో సన్నటి కన్నీటి తెర.

''వాడొచ్చి పది నిమిషాలు కూడా కాలేదు, అప్పుడే మొదలుపెట్టావా?'' మందలింపుగా అన్నాడు బాబాయ్.

''నువ్వలా కూర్చో. నేను కాస్త టీ చేసి పట్టుకొస్తా'' ముందుగదిలోకి దారితీస్తూ అన్నాడు బాబాయ్.

''అదేమిటీ చంద్రం భార్య ఇంట్లో లేదా?'' అప్పుడే గుర్తుకొచ్చి అడిగాను.

''మార్కెట్‌కు వెళ్లింది'' క్లుప్తంగా సమాధానం చెప్పి అయిదు నిమిషాల్లో వేడివేడి టీ కప్పులతో తిరిగొచ్చాడు బాబాయ్.

మరో అరగంట తరువాత చంద్రం, వాడి భార్య రేఖ, ట్యూషన్‌కెళ్లిన వాళ్ల పిల్లలు ఒకళ్ళ తరువాత ఒకరు వచ్చారు. పలకరింపులు, పరామర్శల అనంతరం కొద్దిసేపుండి సెలవు తీసుకున్నాను.

* * *

''నీ రాజుకు చెక్‌రా అబ్బాయి'' గుర్రాన్ని వ్యూహాత్మకంగా కదుపుతూ అన్నాడు బాబాయ్. ఉత్సుకతతో ముందుకు వంగాడు తరువాత నేనే ఎత్తు వేస్తానని. నిస్సహాయంగా చదరంగం బోర్డువైపు చూస్తుండిపోయాను. ఓటమి తప్పదని అర్థమైపోయింది.

''ఎప్పట్లానే నువ్వే గెలిచావులే బాబాయ్'' మరే పావుని కదిల్చే ప్రయత్నం చేయకుండానే ఓటమిని అంగీకరించాన్నేను.

పెద్దగా నవ్వాడు బాబాయ్. ''మరయితే తరువాతి ప్రోగ్రాం ఏమిటి?''

టైమ్ చూశాను. ఎనిమిదవుతోంది. ''ఏముంది ఈపూటకు ఇక్కడే భోంచెయ్యి. నేను మనిద్దరికి ఏదయినా వండుతా. ఈలోగా మొన్న మనం మొదలుపెట్టిన నాటకానికి డైలాగులు ఏం రాస్తే బాగుంటుందో ఆలోచించు.''

''అదో పెద్ద పనా. నేనూ ఓ చెయ్యి వేస్తాను ముందు వంటపనేదో పూర్తిచేద్దాం'' తనూ లేస్తూ అన్నాడు బాబాయి.

మొత్తానికి మరో గంటకల్లా నలభీమపాకం ముగించి భోజనాలు కానిచ్చి స్క్రిప్ట్ ముందేసుకుని కూర్చున్నాం. మా ఆఫీసు రిక్రియేషన్ క్లబ్ తరఫున ప్రదర్శించబోయే నాటకానికి కథ, డైలాగ్స్ సమకూర్చే బాధ్యత చాలా సంతోషంగా నెత్తినేసుకున్నాను. ఈ విషయంలో బాబాయ్ సహకారం మరువలేను. పదకొండువరకూ వుండి బాబాయ్ బయలుదేరాడు ఇహ వెళ్తానంటూ. బాబాయిని ఇంటి దగ్గర డ్రాప్ చేసొచ్చాను.

మర్నాడు ఆదివారం కావడంతో బాబాయ్ ఉదయం ఎనిమిదింటికల్లా వచ్చేశాడు. మరో ఇద్దరు సాహితీ మిత్రులతో కలిసి నాటకానికి అద్భుతమయిన తుదిమెరుగులు దిద్దాం. వైజాగ్ వచ్చిన కొత్తల్లో ఎంతో బోర్‌గా అనిపించే ఆదివారాలు ఇప్పుడు బాబాయ్ కంపెనీతో ఉల్లాసంగా గడిచిపోతున్నాయి. దాదాపు ప్రతిరోజూ బాబాయ్ సాయంత్రం ఆరు కాగానే నేరుగా ఇంటికి వచ్చేస్తాడు. ఆఫీసు అవ్వంగానే నేను కూడా డైరెక్టుగా ఇంటికి వచ్చేస్తాను. కాలక్షేపానికి చెస్, కార్డ్స్ ఏదో ఒకటి మొదలెడతాం. చూస్తుండగానే నాలుగునెలలు గడిచిపోయాయి.

పిన్నిని చూసి చాలా రోజులయ్యింది. చంద్రాన్ని కూడా పలకరించినట్టుంటుందని బాబాయ్ వాళ్లింటికి వెళ్లాను.

''ఇంత వయసొచ్చింది ఏం లాభం? చీటికిమాటికి కాఫీలు, టీలు ఎక్కడ్నించి వస్తాయి? ఇల్లంతా ఆయనొక్కడి సంపాదన మీద గడవాలి. ఇవన్నీ చాలక ఈ గాడిద చాకిరి ఒకటి. అడ్డమయిన వాళ్లందరికీ వండి వార్చటానికే జీవితం అంకితం అయ్యేట్టు వుంది'' లోపల్నుంచి వినవస్తున్న తీవ్ర పదజాలానికి నిర్ఘాంతపోయేను.

చంద్రం భార్య గొంతది.

వంటగదిలోంచి విసురుగా గిన్నెలు కిందపడేసిన శబ్దాలు.

కుర్చీలో తలవంచుకుని కూర్చున్న బాబాయ్ మొహం నన్ను చూడగానే మ్లానమయ్యింది.

పిన్ని పరిస్థితయితే మరీ దారుణం. మాట్లాడ్డానికి కూడా భయపడిపోతోంది. దుఃఖాన్ని, శబ్దాన్ని గొంతులోనే అదిమిపెట్టి కూర్చోమని సైగ చేసింది.

రాకూడని సమయంలో వచ్చానని అర్థమయ్యింది. నన్ను చూసిన రేఖ ముందు బిత్తరపోయినా ఆ తర్వాత నిర్లక్ష్యంగా తల తిప్పేసుకుంది.

''ఏంటి బాబాయ్ ఇది?'' నెమ్మదిగా అన్నాను.

''కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుందిరా'' విరక్తిగా అన్నాడు బాబాయ్.

అక్కడ్నించి వచ్చేశాక ఎందుకో మనశ్శాంతి కరువయ్యింది. బాబాయ్ ఎంత కష్టపడి చంద్రాన్ని పెంచాడో నాకు తెలుసు. వాణ్ణి పెంచటానికి ఎన్ని త్యాగాలు చేశాడో నాకు తెలుసు. అలాంటి బాబాయ్ చంద్రం దగ్గర సుఖంగా లేడని అర్థమయ్యాక ఎందుకో అమితమయిన వేదన కలిగింది.

తరువాత పదిరోజుల దాకా బాబాయ్ మళ్లీ నా దగ్గరకు రాలేదు.

ఉండబట్టలేక నేనే వాళ్లింటికి వెళ్లాను.

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. రాత్రి తొమ్మిద యింది. పిన్ని నిద్రమాత్ర వేసుకుని పడుకున్న ట్టుంది. బాబాయ్ అప్పుడే భోజనం ముందు కూర్చున్నాడు.

చనువుగా పక్క కుర్చీలో కూర్చున్నాను.

చప్పగా చల్లారిపోయిన భోజనం!

పదార్థాలన్నీ పొద్దుట ఎప్పుడో చేసినట్టుగా వున్నాయి. అయిష్టంగా అన్నాన్ని కెలుకుతున్నాడు బాబాయ్.

ఎదయినా వేడిగా తినటం అలవాటు బాబా య్‌కి. నాకిప్పటికీ గుర్తు – బాబాయ్ ఎప్పుడయినా లేటుగా వస్తే తనకోసమని ప్రత్యేకంగా మళ్లీ వేడివే డిగా భోజనం తయారుచేసేది. నేనిక్కడికి వచ్చాక ఎప్పుడు బాబాయిని భోజనం చేయమన్నా మొహ మాటం లేకుండా ఎందకు వుండిపోయాడో అర్థ మయ్యింది.

''బాబాయ్ చంద్రం మిమ్మల్ని బాగా చూసు కుంటున్నాడా?'' అడగలేక అడిగాను.

''మాకున్నది ఒక్కడే కొడుకు. చూసినా చూడక పోయినా ఏం చేయగలం?''

''అలా ఎందుకనుకోవాలి? నీకు పెన్షన్ వస్తుందిగా. దాంతో ఎక్కడయినా వేరే వుండి కాస్త మనశ్శాంతిగా బతకొచ్చుగా.''

అమాయకుడ్ని చూసినట్టు చూశాడు బాబాయ్.

నాలో పంతం పెరిగింది.

''పిన్ని లేవలేదనేగా నీ ఉద్దేశం. అలా అయితే నా దగ్గరకు వచ్చి వుండండి''.

''ఎంతకాలం వుండగలం. ఒకవేళ నువ్వొప్పు కున్నా మీ ఆవిడ కూడా దాన్ని ఆమోదిస్తుందని ఏమిటి నమ్మకం?''

''అలా అయితే చంద్రాన్ని పిలువు. వాడికి కాస్త బుద్ధి చెపుతాను''.

''వాళ్లు లేరు. ఫస్ట్‌షోకి వెళ్లారు. అయినా నువ్వు చంద్రాన్ని మందలిస్తే వాడికి మామీద ప్రేమ కలిగి బాధ్యత తెలుసుకుంటాడా?'' హీనస్వరంతో అడి గేడు బాబాయ్.

కోపాన్ని నిగ్రహించుకుంటూ అన్నాను ''అయితే రేపు సాయంత్రం నువ్వు మనింటికి వచ్చేయ్. నేనేం చేసినా నువ్వు కాదనకూడదు''.

రాత్రి చాలాసేపు ఆలోచిస్తూనే వుండిపో యాను. ఎప్పుడో మగతనిద్రలో పరిష్కారం స్ఫురించింది.

ఆ పరిష్కారం పేరు వసంత.

బాబాయ్ వేరు వెళ్తానంటే అనుకున్నట్టుగానే చంద్రం అభ్యంతరపెట్టలేదు. పిన్ని, బాబాయ్ వసంత ఇంట్లో వుండే ఏర్పాటు చేశాను. వసంత ఇట్లోనే వీళ్లకు ఓ గది కేటాయించారు. బాబాయ్ కొచ్చే పెన్షన్లో మూడువేలు వసంతకిచ్చే ఏర్పాటు చేశాను. అడపాదడపా పిన్ని, బాబాయ్‌లను చూసొ స్తున్నాను.

ఓ మంచిపని చేశానన్న తృప్తి మిగిలింది నాకు.

మరో నెలరోజులు గడిచిపోయాయి.

నేనూ బాబాయ్ కలిసి పూర్తిచేసిన నాటకానికి ప్రధమ బహుమతి వచ్చింది. షీల్డ్‌తో వెళ్లాను బాబాయ్ దగ్గరకు.

వసంత వేడివేడిగా చపాతీలు చేసి తీసుకొ చ్చింది. నన్ను చూడగానే కృతజ్ఞతతో నమస్క రించింది. ఆమె మొహం ప్రశాంతంగా వుంది. వసంత పిల్లలనుకుంటా శుభ్రమయిన బట్టలు కట్టు కుని ఆడుకుంటున్నారు. పిన్ని, భాబాయ్ కూడా బాగా తేరుకున్నారు. వేళకు మంచి భోజనం, పైగా సాధింపులు, ఈసడింపులూ లేవు.

ముగ్గురికీ హార్లిక్స్ తీసుకొచ్చింది వసంత.

చాలా ఆహ్లాదకరంగా గడిచింది ఆరోజు.

సంతోషంగా వుండడం వల్ల అనుకుంటా రోజులు ఇట్టే గడిచిపోతున్నాయి.

* * *

అదృష్టం బాబాయ్ తలుపు తట్టింది.

ఎప్పుడో పదిహేనేళ్ల క్రితం ఓ కోఆపరేటివ్ సొసైటీ దగ్గర పాతికవేలు పెట్టి స్థలం కొన్నాడట బాబాయ్. ఏదో లిటిగేషన్ వల్ల కోర్టులో కేసు ఫైల య్యింది. అందువల్ల సైటుకూడా బాబాయ్ పేర రిజిష్టర్ కాలేదు. ఇప్పుడు, ఇన్నాళ్లకు కేసు క్లియ

**తరువాత బాబాయ్‌ని కలవడం కుదర లేదు. ఎందుకో చంద్రానికి నా పొడ అసలు గిట్టడం లేదు. అందుకే ఎప్పు డయినా బాబాయిని చూడాలని మనస్సు లాగినా ఆ ప్రయత్నాన్ని విర మించుకున్నాను. ఎలా గడుస్తుందో అని దిగులుపడిన సంవత్సరం ఇట్టే గడిచిపోయింది.**

రయ్యి స్థలం బాబాయ్ పేర రిజిస్ట్రేషన్ జరిగింది. అనూహ్యంగా ఇప్పుడా స్థలం ఖరీదు పది లక్షల పైచిలుకే. నా సలహా ప్రకారం బాబాయ్ స్థలం అమ్మేసి డబ్బుని బాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాడు.

పిన్ని ఆనందానికి అంతులేదు.

మంచి విందు భోజనం తయారుచేయించింది వసంత చేత. ''ఏమిటా వడ్డించటం?'' నెయ్యి వేస్తున్న వసంతను కసురుకుంది.

మౌనంగా మరికొంచెం నెయ్యి వడ్డించింది వసంత. భోజనం ముగించి ఆరుబయట కుర్చీలు వేసుకుని కూర్చున్నాం నేనూ, బాబాయ్.

''కాస్త ఆ ఆయుర్వేద తైలం తీసుకొచ్చి కాళ్లకు మర్దన చెయ్యి. ప్రతిదీ చెప్పి చేయించుకోవాలి'' లోపల పిన్ని గర్జిస్తోంది.

వారం రోజుల తర్వాత చంద్రం వచ్చేడు.

తరువాత వాళ్ళావిడా, పిల్లలు వచ్చారు. వాళ్లొ చ్చిన ఆనందంలో పిన్నికి నన్ను పలకరించడానికి కూడా తీరిక దొరకలేదు.

క్రమంగా వాళ్ల రాకపోకలు ఎక్కువయ్యాయి.

''మనవలు కళ్లల్లో మెదులుతున్నార్రా'' అంది పిన్ని ఓసారి.

''కన్నవాళ్లను కాదనుకుని పరాయివాళ్ల పంచన బ్రతకాల్సిన ఖర్మ ఏమిటో'' మరోసారి అంది.

''మేం చంద్రం దగ్గరకు వెళ్లిపోవాలనుకుంటు న్నాంరా'' ఓరోజు సడెన్‌గా అనేశాడు బాబాయ్.

కాదనడానికి నేనెవరిని?

అద్దెకారులో ఘనంగా తల్లిదండ్రుల్ని ఇంటికి తీసుకెళ్లాడు చంద్రం.

వసంత పిల్లలిద్దరూ బిక్కమొహాలు వేసుకుని నిలబడిపోయారు.

పిల్లల్ని దగ్గరకు తీసుకుని పిన్ని, బాబాయ్ వెళ్లి పోయే దృశ్యాన్ని దీనంగా చూస్తుండిపోయింది వసంత.

* * *

చాలారోజుల తరువాత వచ్చాడు బాబాయ్.

''ఈ గురువారం ఫైనాన్స్ కంపెనీ స్టార్ట్ చేస్తున్నాం. నువ్వు తప్పకుండా రావాలిరా'' నా పేరు రాసివున్న ఇన్విటేషన్ చేతికందిస్తూ ఉత్సా హంగా చెప్పాడు బాబాయ్.

చంద్రం ఉద్యోగం చేస్తున్నాడు. ఇప్పుడీ బిజినెస్ గొడవేమిటో అర్థంకాలేదు.

నా అయోమయం బాబాయ్‌కి అర్థమయిన ట్టుంది.

''స్థలం అమ్మగా వచ్చిన డబ్బుని బ్యాంక్‌లో వేశాం కదా. దానిమీద వచ్చే వడ్డీ పెద్దగా గిట్టు బాటు కావడం లేదురా. ఫైనాన్స్ కంపెనీలో పెడితే పదింతలు సంపాదించొచ్చని చంద్రం ఐడియా'' వివ రంగా చెప్పుకొచ్చాడు.

ఓపెనింగ్ ఫంక్షన్ ఘనంగా జరిగింది. అన్నట్టు ఫైనాన్స్ కంపెనీ చంద్రం భార్య పేరుమీద వుందిట.

తరువాత బాబాయ్‌ని కలవడం కుదరలేదు. ఎందుకో చంద్రానికి నా పొడ అసలు గిట్టడం లేదు. అందుకే ఎప్పుడయినా బాబాయిని చూడాలని మనస్సు లాగినా ఆ ప్రయత్నాన్ని విరమించుకు న్నాను. ఎలా గడుస్తుందో అని దిగులుపడిన సంవ త్సరం ఇట్టే గడిచిపోయింది.

బబ్లూ టెన్త్ పరీక్షలు అయిపోయాయి. పిల్లలతో సహా వైజాగ్ రావటానికి విమల సిద్ధపడింది. అయితే హైద్రాబాద్ బ్రాంచిలో పనిచేస్తున్న శర్మ గారు విఆర్ఎస్ తీసుకోవడంతో అక్కడ ఓ వేకెన్సీ క్రియేటయ్యింది. లక్కీగా ఆ పోస్టుకు నన్ను ట్రాన్స్ ఫర్ చేశారు. విమల ఆనందానికి అవధులు లేవు. రిలీవ్ అయ్యి హైద్రాబాద్ వెళ్లిపోయేముందు బాబా య్‌కు చెప్పి వెళ్దామని వాళ్లింటికి వెళ్లాను.

''ఛీఛీ జీవితం అంతా ఇలా అడ్డమయినవాళ్లకి చాకిరి చెయ్యడంతో గడిచిపోతోంది. అయినా ఎన్న నుకుని ఏం లాభం? సిగ్గులేకుండా ఇంటిని పట్టు కుని పాకులాడేవాళ్లని అనాలి'' లోపల్నించి తిట్ల వర్షం కురుస్తోంది.

చంద్రం భార్య గొంతది.

తరువాత విసురుగా గిన్నెల శబ్దాలు వినిపించ సాగాయి.

గుమ్మం బయటే ఆగిపోయిన నాకు లోపల దృశ్యం కళ్లకు కట్టినట్లుగా సాక్షాత్కరించింది.

కుర్చీలో కూర్చున్న బాబాయ్ తల నేలకు వాలి వుంది.

ఇటు పిన్నయితే భయంతో మంచానికి అంటు కుపోయింది. చిన్న శబ్దాన్ని కూడా బయటకు రానీ కుండా గొంతులోనే నొక్కిపెట్టేసింది. ★